
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
29 నవంబర్ 2025
పేజీలు : 10




# జోరుగా మంతనాలు

- సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలపై దృష్టి
- పార్టీల గుర్తులు లేకుండా ఎన్నికలు
- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అన్ని పార్టీలు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (జనం సాక్షి):** గ్రామ పంచా యతీ ఎన్నికల రిజర్వే షన్లు ఖరారు కావడం, ఎన్నికల షెడ్యూల్ కూడా జారీ కావడంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగానే ఈనెల 27 నుంచి మొదటి విడత ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల దాఖలు కూడా మొదలయ్యాయి. దీంతో పల్లెల్లో మంతనాలు జోరందుకు న్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యంగా సర్పంచ్ పీఠంపై కన్నేసిన వారంతా జిల్లా, రాష్ట్ర నాయకులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో పడ్డారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగకున్నా గ్రామ స్థాయిలో తమ పార్టీ పునాదులను పటిష్టం చేసుకోవడానికి అభ్యర్థులను రాజకీయ పార్టీలు బలపరుస్తాయి.

**మంతనాల జోరు..**

రిజర్వేషన్ల అనుకూలత, గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకొని అప్పుడే ఆశావహులు ఎమ్మెల్యేలతో మంతనాలు జరుపుతున్నారు. ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్ల వివరాలు తెలుసుకొని ఆ మేరకు ఆ పంచాయతీల్లో పోటీ చేసి గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులను గుర్తించే పనిలో పడ్డారు. మండలాల వారీగా ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో తాజా రాజకీయ పరిస్థితులు, పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహా లపై చర్చిం చేందుకు సన్నాహాలు చేసుకుం టున్నారు. మండల స్థాయి నాయకుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.
అధికార పార్టీ నాయకుల్లో గెలుపు దీమా అధికంగా ఉంది. మిగతా 4లో..



# విద్యార్థులు కొత్త ఆలోచనలకు పదును పెట్టాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 28 జనం సాక్షి** రోజురోజుకు సాంకేతికపరంగా అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులు సైన్స్ ను అందిపుచ్చుకుని కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శు క్రవారం వనపర్తి మండలం చిట్యాలలో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26, ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విద్యార్థు ల్లో లాజికల్ థింకింగ్ పెంచడం కోసం సైన్స్ ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేకంగా పుస్తకాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఆ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ ప్రారంభించారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి 150 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరవుతున్నారు. మొత్తం 270 వైజ్ఞానిక ప్రజలు ఇక్కడ ప్రదర్శించనున్నారు. మిగతా 3లో..



## సిఎం భద్రతా బందోబస్తు ఏర్పాట్లు.. సమీక్ష

6

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 28(జనం సాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, మిగతా10లో



## విద్య శిక్షణా తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలన బృందం

10

# ఇసుక దోపిడి.. అధికారుల చోద్యం ?

**గద్వాల టౌన్ నవంబర్ 28 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో గృహ నిర్మాణాలకు ప్రభుత్వ మరియు ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక దొరుకుతున్న నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రం అన్ని రంగాల నిర్మాణాలకు పిడికెడు ఇసక దొరకక పోవడానికి కారణం ఎవరు అనే దిశగా గత కొన్నాళ్లుగా గ్రామ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అందుకు కారణం ఎవరు అనే విషయం కూడా బయటపడ్డది. జాతీయ సంపదలు చట్టబద్ధత లోపల వాడుకోవాలి అనే విషయాన్ని మరిచితే భావితరాలు కాళ్లు చేతులు లేకుండా,మొండెం లేకుండా,కళ్ళు లేకుండా, విగట జీవులుగా పుడతారని విషయాన్ని మరిచి ఎవనికి వాడు ఎంత దొరికితే అంత దోచుకుని దాచుకుంటున్న నేపథ్యం జిల్లాలో చోటు చేసుకున్నది.అధికారపక్షం ప్రతిపక్షం అఖిలపక్షం ప్రజా సంఘాలు ఉన్నతాధికారులకు విన్నపాలు చేసుకున్న సందర్భాలు వేలకొలది ఆ విన్నపాలు బుగ్గిపాలు



అయ్యాయేమో! ప్రభుత్వం ఒకపక్క ప్రజలకు ఇసుక అందాలి అని రకరకాల మార్గాల ద్వారా చర్యలు చేపడితే వాటికి తూట్లు పొడుచుకుంటూ నడిగడ్డ ప్రాంతంలో మాత్రమే ఇసక మట్టి దొరకకపోవడానికి కారణం ఎవరు?.జాతీయ సంపదలను కొల్లగొట్టినటువంటివాడు అధికారి అయిన నాయకులైన జర్నలిస్టులైన ఆ కుటుంబాలు అధోగతి పాలై పోతాయి అనే పైవాడి శాపాలు వీళ్లకు వినిపించడం లేదా? కనిపించడం లేదా? అని ప్రజలు ప్రజా సంఘాలు అనుకుంటున్నారు. ప్రతి సోమవారం జిల్లా ఉన్నతాధికారికి ఇసుకో ఇసుక, మట్టో మట్టి,కొన్ని ప్రాంతాల్లో తాగునీరు మరికొన్ని ప్రాంతాల్లో సాగునీరు అందడం లేదని గగ్గోలు పెడుతున్న వైనం,నిత్యం అధికారుల దృష్టికి తెస్తున్న చర్యలు మాత్రం శూన్యమంటున్నాయి. ప్రజా సంఘాలు.ఏది ఏమైనా ఇప్పటికైనా నడిగడ్డ ప్రాంత అధికార గణం,ప్రజా ప్రతినిధులు పైవిషయాలపై జాతీయ సంపదను కొల్లగొడుతున్న వారిపట్ల పోలీసుల ఇనుప బూట్లతో తొక్కిస్తే తప్ప జాతీయ సంపదను కొల్లగొడుతున్న వారిని నియంత్రించలేరా అని ప్రజా సంఘాలు ప్రజలు అనుకుంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రాంతంలో జరుగుతున్న దోపిడి సివిల్ సప్లై బియ్యం, చేపలు పట్టే అలవి వలలు,క్యాట్ ఫిష్,సీడు మాఫియా,ఇసుక మట్టి మాఫియా,భారతదేశంలో ఉన్న ఆలయాల్లో ఈ ప్రాంతం లో అతిపెద్ద ఆలయంలో జరుగుతున్న దోపిడి,ఈ ప్రాం తం ఇప్పటికే ఆర్థిక దోపిడికి గురైంది ఇంకా గురి అవుతూనే ఉన్నది. ఓ పిడికిడి మంది తమ ఆర్థిక స్వలంబన కోసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా శాస్త్ర విజ్ఞాన పరంగా ఇంకో 60 ఏళ్లు పడుతుంది. చివరిగా ఒక మాట అధికారుల మిగతా 6లో..

## మాగనూర్ మండల బిజెపి అధ్యక్షులుగా జయానంద్ రెడ్డి



**మాగనూర్ నవంబర్ 28 (జనంసాక్షి)** మాగనూర్ మండల బిజెపి అధ్యక్షులుగా జయానంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ గౌడ్ కరిమణి తిమ్మప్పలను నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇది వరకు బిజెపి మాగనూర్ మండలం ఉమ్మడి మండల కార్యవర్గం ఉండేది. అయితే మాగనూర్ మండలం కృష్ణ,మాగనూర్ మండలా లుగా విభజించబడింది. దాంతో మిగతా పార్టీలు ఆయా రెండు మండలాలకు పార్టీ కార్యవర్గాలను ఏర్పాటు చేశాయి.బిజెపి మాత్రమే కృష్ణ,మాగనూర్ ఉమ్మడి మండల కార్యవర్గాన్ని కొనసాగించింది. ఆయా మండలాల కార్యకర్తల డిమాండ్ మేరకు రెండు మండలాలకు వేరు వేరు కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో భాగంగా మాగనూర్ మండల బిజెపి అధ్యక్షుడుగా జయానంధ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అశోక్ గౌడ్ కరెమని తిమ్మప్పలను జిల్లా అధ్యక్షుడు నియ మించారు. ఈ సందర్భంగా మండల బిజెపి నూతన అధ్యక్షుడు జయానాంద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిజెపిని మరింత పటిష్టం చేస్తానని అన్నారు.అధ్యక్షుడుగా నియమించి నందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు సత్వరమే డబ్బులు అకౌంట్‌లో వేయాలి

- రాష్ట్ర సివిల్ సప్లై మేనేజర్ అభిషేక్ సింగ్



**మాగనూర్ నవంబర్ 28: (జనం సాక్షి):** మండలంలోని శనిగరం గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లై జనరల్ మేనేజర్ అభిషేక్ సింగ్, ఏఎం ప్రమోద, ఇంద్రిసా సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయిన రైతులకు సత్వరమే వారి అకౌంట్ లలో డబ్బులు వేయాలని ఆయన అక్కడ పని చేస్తున్న సిబ్బందిని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగులు, మిల్లర్లను అన్లోడింగ్ గురించి మాట్లాడారు. ట్యాబ్ ఎంట్రీ ఏ రోజుకారోజు నమోదు చేసి రైతులకు డబ్బులు అకౌంట్ లో వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపిఎం జి శ్రీనివాసు గౌడ్, సీసీ సంపత్, వి వో అధ్యక్షురాలు శ్యామల, వి ఓ ఏ కిరణ్ భాయ్, కమిటీ సభ్యులు రతన్ భాయ్, శ్రీకాంత్, రఘు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**కృష్ణ, నవంబర్ 28 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కృష్ణ మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ విజయ లక్ష్మి ,తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై ఎస్ ఎమ్ నవీద్, మండల పరిధిలోని క్లస్టర్లను, సరిహద్దులోని కృష్ణ 167 బోర్డర్, గ్రామలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను, పాఠశాలను, శుక్రవారం పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.అదే విధంగా, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు భద్రతా చర్యలు, చుట్టుపక్కల నిఘా, క్రమ శిక్షణపై ప్రత్యేక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, ప్రజలు భయపడకుండా, స్వేచ్ఛగా తమ ఓటును హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది అని తెలిపారు.




## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, నవంబర్ 28 (జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు



సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని ఆమె సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, విజయలక్ష్మి, అడిషనల్ పిఆర్ఓ ఏడుకొండలు, మీడియా ప్రతినిధులు, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో కెజిబివి విద్యార్థినుల ప్రతిభ



**ఖిల్లా ఘనాపురం, నవంబర్ 28, (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసి యేషన్ వారు వరంగల్ హనుమకొండ జిల్లా టెన్నికాయిట్( రింగ్ బాల్) అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21వరకు హను మకొండ ఐ.డి.ఎల్. పాఠశాలలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో ఖిల్లా ఘనపూర్ కేజీబీవీ పాఠశాల బాలికలు వైష్ణవి, భువనేశ్వరి పాల్గొని అసమాన క్రీడ నైపుణ్యతను ప్రదర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత శుక్రవారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ నుండి 78 మంది బాలికలు పాల్గొన్న జూనియర్ టెనికైట్ క్రీడలలో వైష్ణవి 8వ స్థానం, భువనేశ్వరి 9వ స్థానం, తేజస్విని పదవ స్థానం పొందినట్లు తెలిపారు,క్రీడలలో ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి జూనియర్ రింగ్ బాల్ పోటీలలో వైష్ణవి, భువనేశ్వరి, తేజస్విని మెడల్, ప్రశంసా పత్రము పొందినం దుకు తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కోచ్ బి.గోపాలం మా కేజీబీవీ పాఠశాలలా బాలికలకు మెడల్, సర్టిఫికెట్ అందజేసి, ఘనంగా సన్మానించరని తెలిపారు. మాట్లాడుతూ ,భవిష్యత్తులో వైష్ణవి ,భువనేశ్వరి, తేజస్విని జాతీయస్థాయి క్రీడాకారిణి లగా ఎదుగుతారని, అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యా యులుగా మేము అందరం ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము సమాజంలో గౌరవం ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ లభిస్తాయని, తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో క్రీడాలలో విద్యా ర్థులకు మంచి ప్రోత్సాహం అందిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.గోపాలం ను పాఠశాల తరఫున ఎస్ఓ లలిత, పి ఈ టి చిట్టి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి, రామ చంద్రమ్మ పాఠశాల ఎస్ఓ సిహెచ్ లలిత, ఉపాధ్యాయ బృందము జి. త్రివేణి,కె. వెంకటేశ్వరమ్మ, ఏ. భార్గవి, కమురున్నిసా బేగం, నహీదా అంజుమ్, అమరావతి, రాధిక, భార్గవి, తల్లిదండ్రులు శివ లీల, చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 28(జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లను దృష్టిలో ఉంచుకుని, గద్వాల మండలంలోని పరుమల గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరగాలనీ, ఎలాంటి అవాంఛిత ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలకు పారదర్శ కమైన వాతావరణం కల్పించడం ప్రతి సిబ్బం ది బాధ్యత అని చెప్పారు. ఎలక్షన్ ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదనీ, ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని ప్రయత్ని ంచిన



వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. జిల్లాలో సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా, బందోబస్తు,పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు,మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాల సీట్లు 150కు పెంచాలి

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**
**గద్వాల నడిగడ్డ,నవంబర్ 28(జనం సాక్షి)**
గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాల సీట్లు 150కు పెంచాలనీ, మెడికల్ కళాశాల సమస్యల వలయంగా మారిందని, ప్రొఫె సర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు లేక మెడికల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజా సంఘాల నాయకుల న్నారు. శుక్రవారం మెడికల్ కళాశాల సంద ర్శన సందర్భంగా ప్రజా సంఘాల నాయకు లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కళాశాల మహబూబ్ నగర్ మెడికల్ కళాశాలకు 220 సీట్లు,నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాలకు 150, వనపర్తి మెడికల్ కళాశాలకు150 సీట్లు నడిగడ్డ ప్రాంతమైన గద్వాల కు కేవలం 50 సీట్లకే పరిమితం చేశారు అంటే ఇక్కడున్న పాలకులు ఇక్కడి ప్రజలపై ఎలాంటి వివక్ష చూపుతున్నారో దీన్ని బట్టి అర్థమవుతుంది అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉన్న మెడికల్ కళాశాలను సంఘాల చెరువును ఆనుకొని నిర్మించారనీ, అభివృద్ధి అంటే ఇదేనా.? జిల్లా ప్రజలు అర్థం చేసుకోవాలనీ, విద్యార్థినీలు 64,బాలుర విద్యార్థుల 36



మంది ఉన్నప్పటికీ వారికి సరైన వసతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలకు ప్రభుత్వమే బస్సులు కేటాయించినప్పటికీ గద్వాలలో ఉన్న మెడికల్ కాలేజీకి ఇంత వరకు బస్సులు కేటాయించలేదంటే నడిగడ్డ ప్రాంతం అంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని మండిపడ్డారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు సరైన రవాణా వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# విద్యార్థులు కొత్త ఆలోచనలకు పదును పెట్టాలి







ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి కొత్త కొత్త ఆలోచనలపై దృష్టి సారించి సాంకేతిక రంగంలో ఎదగాలన్నారు. రోజురోజుకు సాంకేతిక పరంగా అనేక మార్పులు వస్తున్నాయని,వాటికి అనుగుణంగా కొత్త ఆలోచనల కు పదును పెట్టాలన్నారు. సైన్స్ అంటేనే నిజం అని, సైన్స్ ద్వారా ప్రపంచంలో ప్రకృతిలో దాగి ఉన్న నిజాలను తెలుసుకోవచ్చని చెప్పారు. సైన్స్ ను అలవర్చుకుంటే జీవితంలో ముందుకు వెళ్ళగలమని చెప్పారు. ఈరోజు మనం ఇక్కడి నుండే ఇతర గ్రహాల పైన డ్రోన్లను ఆపరేట్ చేయగలుగుతున్నామని అంతగా సాంకేతికత అభివృద్ధి చెందిందని తెలిపారు. సైన్స్ పై ఆసక్తి పెట్టి విద్యార్థులు పరిశోధనాత్మక విధానంలో ప్రతి విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి మార్గం సైన్స్ చూపిస్తుందని, అది సృజనాత్మక ఆలోచనలతోనే సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో కొత్త ఆవిష్కరణల ద్వారా ప్రతీ రంగం అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందన్నారు. ప్రపంచం ఆధునిక సాంకేతికత వైపు పరుగెడుతుందని, విద్యార్థులు సైన్స్‌లో ప్రతీ అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని సూచించారు. కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వాటికి సంబంధించి ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కోసం కలెక్టర్ చేస్తున్న కృషిని వివరిస్తూచేస్తున్న కృషిని వివరిస్తూ విద్యాశాఖ వివరిస్తూ అధికారులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జి సి డి ఓ శుభ లక్ష్మి, చిట్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణపై శిశు మందిర్‌లో గోడపత్రిక ఆవిష్కరణ

**హుస్నాబాద్ నవంబర్ 28 జనం సాక్షి :** హుస్నాబాద్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గోడపత్రికను పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్తను కాల్చకూ డదని, చెత్తను తడి చెత్త మరియు పొడి చెత్తగా వేరు చేయాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే ప్లాస్టిక్ వినియో గాన్ని నిషేధించాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణాన్ని కలుషితం చేయకూడదని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్, కార్యదర్శి బబ్బుల రవీందర్, సహాయ కార్యదర్శి పోల్సాని బాపురావు, పాఠశాల హెచ్.ఎం. శ్రీలత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ డాక్టర్స్ సెల్ మెడికల్, హెల్త్ వింగ్ చైర్మన్‌గా డా.సంతోష్ కుమార్



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 28 :** జనగామ జిల్లా డీసీసీ డాక్టర్స్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా ఎడెల్లి సంతోష్ కుమార్ నియామకమయ్యారు. ఈమేరకు గాంధీభవన్ లోని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. తమ ఎన్నికకు కృషి చేసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభ్యర్థుల ఎంపికపై కసరత్తు



**సంగారెడ్డి, నవంబర్ 28 (జనం సాక్షి)**
పంచాయతీ ఎన్నికల నిర్వహణ కు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడంతో కోహీర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు తమ తమ పార్టీ ల తరుపున ఎన్నికలలో పోటీ నిలిపేందుకు అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నారు కోహీర్ మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు కాగా చింతలఘాట్, ఖానాపూర్ మనియార్ పల్లి వెంకటాపూర్ గ్రామ పంచాయతీకు యస్‌సి జనరల్, పోతిరెడ్డిపల్లి ,మద్రి గురుజువాడ గ్రామాలకు ఎస్ సి మహిళలకు , పిచేరగడి తండా కు ఎస్టీ మహిళ గోటిగార్ పల్లికి ఎస్‌టి జనరల్, బడంపేట, మాచిరెడ్డిపల్లి, పైడిగుమ్మల్, పర్సపల్లి, రాజనెల్లి, సిద్దా పూర్ తండా జెనరల్ సజ్జపూర్ బిలాల్ పూర్,కవెల్లి, నాగిరెడ్డిపల్లి, పీచేరాగడి , మహిళ జనరల్ లకు కొత్తూరు డి, దిగ్వాల్ బి సి జనరల్, కొత్తూరు కె కు మహిళ రిజర్వేషన్ లు కల్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరుపున ఆ పార్టీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు, బీజేపీ అధ్యక్షుడు వద్యనాథ్ ఆయా పార్టీల కార్యకర్తలతో నాయకులతో సమావే శాలు ఏర్పాటు చేసుకొని అభ్యర్థుల ఎంపిక కోసం అభిప్రాయాలు తీసుకుంటున్నారు.

# నేటి నుండి అందుబాటులో నామినేషన్ పత్రాలు

### తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**తూప్రాన్ నవంబర్ 28(జనం సాక్షి):**



సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులకు నేటి నుండి ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంటాయని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. తూప్రాన్ ఎంపీడీవో నిక పంచాయతీ ఎన్నికల నామినేషన్ కౌంటర్లను తూప్రాన్ రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఎస్సై శివానందం ఎంపీడీవో శాలిక తూప్రాన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకొని పూర్తి చేయాలని పత్రము పాతదైన పర్వాలేదని ఏమైనా అనుమానాలు ఉంటే ఎంపీడీవోను అధికారులను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ డివిజన్లో రెండో విడతలో మనోహరాబాద్ తూప్రాన్ చేగుంట నార్సింగి మండలా లలో అన్ని గ్రామాలలో ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎన్నికలకు ఆయా మండలాలలో ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ గురించి నియామావళి నిబంధనల గురించి తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం ధృవపత్రాలు సిద్ధం చేసుకోవాలని ఆదివారం నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని శనివారం నుండి ఎంపీడీవో కార్యాల యాల్లో నామినేషన్ ధృవపత్రాలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా ఆర్డీవో తెలిపారు. శాంతియుత వాతావరణం లో నామినేషన్లు స్వీకరించడానికి అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న తుడి నవణిత్ రెడ్డి

**శ్రీరంగాపూర్ నవంబర్ 28 జనం సాక్షి**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల తుడిమేగా రెడ్డి కుమారుడు తుడి నవనీత్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రంగనాయక స్వామిని దర్శించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య ముదిరాజ్ శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు ,పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జల్లి చెక్‌పోస్ట్ ను సందర్శించిన ఎంపీడీఓ శ్రీనివాస్

**మాగనూర్ నవంబర్ 28 (జనంసాక్షి)**
పంచాయతీ ఎన్నికల సందర్భంగా మాగనూరు మండలం ఉజ్జల్లి సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌ను శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద పటిష్ట నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట కార్యదర్శులు తిమ్మప్ప, నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.



# పంచాయతీ పోరుపై పల్లెల్లో జోరుగా మంతనాలు



ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వు అయిన గ్రామ పంచాయతీల్లో కొంచెం ఆర్థిక పరపతి ఉన్నవారు పోటీకి సన్నద్ధమ వుతున్నారు. సర్పంచ్ పదవులకు పోటీ ఎక్కువ ఉన్న చోట అసంతృప్తి చోటు చేసుకోకుండా పార్టీ నాయకులు ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసు కుంటున్నారు. గ్రామాల్లో ఒకరిని సర్పంచ్, మరొకరిని ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలోకి దింపాలని యోచిస్తున్నారు. పల్లెల్లో పట్టు సాధిం చేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. పార్టీ గుర్తులు లేకపో యినా తమ కార్యకర్తలను గెలిపించుకోవాలనే లక్ష్యంతో కసరత్తు చేస్తున్నాయి.

**కాంగ్రెస్ వ్యూహాలు**

అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపు ధీమాతో కొద్ది నెలల నుంచే పావులు కదుపుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు కల్పించడం ద్వారా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను గంప గుత్తగా తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ కోర్టు తీర్పులతో ఆ వ్యూహం బెడిసికొట్టింది. అయినా కూడా జనరల్ స్థానాల్లో వీలయినంత ఎక్కువ మంది బీసీలకు పార్టీ పక్షాన మద్దతు ఇవ్వడం ద్వారా వారి గెలుపు కోసం కృషి చేయా అని యోచిస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కావడంతో వారిని ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో భాగంగా ఎన్ని కల షెడ్యూల్ జారీ కావడానికి ముందే ఇంది. రమ్మ చీరల పంపిణీ పూర్తి చేసింది. దీంతో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యుల మద్దతును కూడగట్టుకునేందుకు కూడా కోడ్ అమ లుకు కొన్ని గంటల ముందే వడ్డీ లేని రుణాలను విడుదల చేసిం ది. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, గృహజ్యోతి వంటి సంక్షేమ పథ కాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఉంది.

**బీఆర్ ఎస్కు సవాల్..**

మరో వైపు బీఆర్ఎస్ పార్టీ కూడా తన వంతు ప్రయత్నాలను మొదలు పెట్టింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరవరా జయం చవి చూసిన ఆ పార్టీ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించడం ద్వారా పునరుజ్జీవనం పొందే ఆలోచనలో ఉంది. ఈ మేరకు గత పదేళ్ల పాలనలో పంచాయతీల అభివృద్ధికి చేసిన కృషిని, గ్రామాల్లో కల్పించిన మౌలిక వసతులను గుర్తు చేయడం ద్వారా పల్లె ఓటర్లను ప్రసన్నం చేసుకునే దిశగా వ్యూహాలను రచి స్తోంది. పల్లెల్లో బీఆర్ఎస్కు ఇప్పటికీ గట్టి పునాదులే ఉన్నాయి. క్యాడర్ ఉంది. క్రియాశీల నాయకులు ఉన్నారు. వారందరిలో ఉత్సాహం నింపడం ద్వారా పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, సర్పంచులు నడుం బిగిస్తున్నారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యా లను ఎండగట్టడం ద్వారా ఓటర్లను ఆకట్టుకో వాలని చూస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు అనుకూలంగా మారుతుందని ఆ పార్టీ నాయకులు బలంగా నమ్ముతున్నారు.

**బీజేపీ ఆరాటం**

మరో వైపు బీజేపీ కూడా పంచాయతీ ఎన్నికల్లో ఖాతాలను తెర వాలని చూస్తోంది. మెదక్ పార్లమెంట్ సభ్యునిగా ఎం రఘు నందన్ రావు (బిజెపి) గెలుపుతో జిల్లాలోని బిజెపి క్యాడర్ గ్రామ గ్రామాన తమ అభ్యర్థులను పోటీలో ఉంచాలని వ్యూహాత్మ కంగా వ్యవహరిస్తున్నారు. వీలైనంత మేరకు తమ పార్టీ నాయకులు సర్పంచులుగా గెలిచేలా వ్యూహరచనలు చేస్తోంది. వాస్తవానికి గత పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మద్దతు దారుల్లో ఎక్కువ మంది సర్పంచ్లుగా గెలవలేక పోయారు. ఫలితంగా గ్రామ స్థాయిలో ఆ పార్టీ పునాదులు అంత బలంగా లేవు. ఈ దృష్ట్యా పల్లెల్లో పార్టీని విస్తరించేం దుకు, పునాదులను పటిష్టపరుచుకునేందుకు పంచా యతీ ఎన్నికలను ఒక అవకాశంగా వాడుకోవాలని చూస్తోంది.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావసం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 28(జనం సాక్షి):**

ప్రత్యేక అవస రాలు గల పిల్లలకు పునర వాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచిం చారు. జిల్లా మహిళా అభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి "మాతృ త్వం ఒక వరం – అందుకు దత్తత మరో మార్గం"కు సంబందించిన వాల్ పోస్టర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడు దల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా ప్రతి సంవత్సరం నవంబర్ నెలను దత్తత తీసుకున్న నెలగా జరుపుకో వడం జరుగుతదని అలాగే ఈ సంవత్సరం కూడా జరు పుకుం టారని తెలిపారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏటా థీమ్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంస్థాగతంగా లేని వారికి పునరావాసం కల్పించ డమే ఉదేశ్యంఅని ఆమె చెప్పారు. ప్రతి బిడ్డ ఇనీట్యూ షన్ లోనే మగ్గి పోకుండా వారిని దత్తత ఇవ్వాలని, పిల్లలను అక్రమంగా కొనడం కానీ, అమ్మడం కానీ చేయ కుండా చట్ట ప్రకారంగా దత్తత తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు. పిల్లలు పుట్టిన తర్వా త వద్దు అనుకునే వాళ్ళు మహిళా శిశు సంఘక్షే శాఖ కార్యాలయాన్ని సంప్రదించి తమ పిల్లలను అప్పగించా లని సూచించారు. ఈ ఏడాది ప్రత్యేక అవసరాలు గల పిల్ల ల సంస్థాగత పునరావాసం అనే థీమ్‌తో ఈ ప్రచారం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రత్యేక అవసరాలు గల పిల్లలను దత్తత తీసుకోవ డాన్ని ప్రోత్సహించడం, దత్త త గురించి ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించడం, దత్తత ద్వారా పిల్లలు, కుటుం బాలకు కలిగే సంతోషాన్ని చాటడమే అని వివరించారు.

బాలల న్యాయ (బాలల రక్షణ, సంరక్షణ) చట్టం, 2015 ప్రకారం చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచు కోవడం నేరమని, చట్ట విరు ద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చి నా.. తీసుకున్నా..వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రుపాయల జరిమానా విధించడం జరుగుతుంద న్నారు. ఏ ప్రయోజనం కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మడం కానీ కొనడం గానీ జరిగితే వారికి ఐదేళ్ళ వరకు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమా నా విధించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వమే కోర్టు ద్వారా చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అంతే కాకుం డా వైద్యశాల/నర్సింగ్ హెూమ్/ప్రసూతి గృహంలో పని చేసే సిబ్బంది పై నేరానికి పాల్పడినట్లయితే వారికి విధించే జైలు శిక్షకాలం3 సంఎల నుండి 7 సం? ల వరకు ఉంటుందని ఆమె తెలిపారు.ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్ద నుంచే దత్తత కోసం దరఖాస్తు www.cara.wcd.gov.in (or) www.missionvatsalya.wcd.gov.in చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారు తమ పాన్ కార్డు, దంపతుల ఫోటోలు (4ఐ6) సైజు – నివాసం ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/పాస్ పోర్టు/డ్రైవింగ్ లైసెన్స్), ఆదాయ ధృవీకరణ పత్రం(సాలరీ స్లిప్ / ఐటి రిటర్న్స్ ), వివాహ ధృవీకరణ పత్రం (రిజిస్ట్రేషన్ కార్యాల యం నుండి), జనన ధృవీ కరణ పత్రాలు, (దంపతు లిద్దరివీ)దంపతులిద్దరికీ ఎటువంటి దీర్ఘకాలిక లేదా ప్రాణాంతక వ్యాధులు లేవని దత్తతకు అర్హులని డాక్టర్ చేత పొందిన మెడికల్ సర్టిఫికేట్లు తపర్చీ దరఖాస్తు చేసుకొనే సమయంలో రూ6,000/- లను పాప/బాబును తీసు కొనేటప్పుడు రూ 50,000/- లను ప్రభు త్వానికి డి.డి. రూపంలో చెల్లించాల్సి ఉంటుం దన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కోసం శిశుగృహ, జిల్లా బాలల పరిరక్షణ విభా గం, జిల్లా సంక్షేమా ధికారి కార్యాలయం నారాయణ పేటను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, డీసీపీ ఓ కరిష్మా, ఆరోగ్య శాఖ అధికారి బిక్షపతి పాల్గొన్నారు.

# రెండో రోజు జోరుగా సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ



**ర్యాలీలతో తరలివచ్చిన అభ్యర్థులు**



**సదాశివపేట నవంబర్ 28(జనం సాక్షి)**

సదాశివపేట మండలంలో సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. అభ్యర్థులు ర్యాలీలు, బల ప్రదర్శనతో నామినేషన్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఎంకెపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నాగరి గారి శేఖర్ వార్డు మెంబర్ అభ్యర్థులతో స్థానిక నాయకులు,కార్యకర్తలతో ,గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి వెంకటాపురం గ్రామపంచాయతీ భవన్ లో నామినేషన్ దాఖలు చేశారు.అలాగే మండల పరిధి గొల్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మునిగే సుజాత నవీన్, వార్డు మెంబర్ల అభ్యర్థులతో,కాంగ్రెస్ సర్పంచ్ నాటిక శాల లావణ్య జోగయ్య, వార్డు మెంబర్ లతో కలిసి భారీ ర్యాలీ తో నామినేషన్ దాఖలు చేశారు.అదే విధంగా పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బోయిని లావణ్య శ్రీనివాస్,వార్డు మెంబర్ల తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో కేంద్రల వద్ద కోలాహలం నెలకొంది.

# పాటలతో ప్రజలను చైతన్య పరచాలి

**ప్రజానాట్య మండలి**

**వీపనగండ్ల, నవంబర్ 28 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ప్రజానాట్యమండలి నూతన గ్రామకమిటిని 16 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజానాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి యం డి మహబూబ్ సాని మాట్లాడుతూ ఎన్నుకోబడిన గ్రామకమిటి ప్రజానాట్యమండలి ఆశయాలను సాధించడంలో ప్రతి సభ్యుడు కట్టుబడి ఉండాలని నాయకులు మాట్లాడే మాటలకన్న గాయకులు పాడే పాటకు ప్రజలు చైతన్యవంతులవుతారని ప్రజానాట్యమండలి కళాకారులు ఎల్లప్పుడూ ప్రజల పక్షం ఉండాలని తమ ఆట, పాట,మాట అనేది పాలకులను ప్రశ్నించే విధంగా ప్రతి సభ్యుడు ఎదగాలని ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రజానాట్యమండలి గ్రామకమిటి సభ్యులకు సూచిస్తూ ఆనాడు బండెనకబండిగట్టి పదహారు బండ్లు కట్టి ఏబండ్లె వస్తావు కొడుకో నైజాము సర్కరోడ అని రాసి పాడిన బండి యాదగిరి పాటకు ఆ నాటి తెలంగాణ ప్రజలు చైతన్య వంతులై తిరగబడి నిజాం ప్రభుత్వానికి గోరికట్టడంలో పాటే ప్రముఖపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మొట్టమొదటి సారిగా ప్రజానాట్యమండలి 1943 లో ఆవిర్భవించిందని ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రజల పక్షాన నిలబడి పాడుతూ,ఆడుతూ నిత్యం ప్రజలను చైతన్యం చేస్తూ వస్తుం దన్నారు. కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం,జాలరిపగ్గం, సాలెలమగ్గం, సహస్ర వృత్తుల సమస్త చిహ్నం శ్రమైక్యజీవనసౌందర్యానికి సమానమైనది లేనేలేదోయ్ అన్న మహాకవి శ్రీశ్రీ చెప్పిన చారిత్రక సత్యాన్ని వెలుగెత్తి చాటుతూ గొంతెత్తి నినదిస్తూ ప్రజానాట్యమండలి ముందుకు సాగుతుందని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తెలిపారు. ప్రజాకళాకారుడు క్రమశిక్షణతో మెలగాలని పేద, గొప్ప తేడాలన్నవి లేకుండా కులం, మతం,ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రజలకు ఆదర్శవంతులుగా ఉండాలని ఆయన కోరారు. నూతన గ్రామకమిటిలో అధ్యక్ష, కార్యదర్శులు గా యం,డి అయాన్, భాను ప్రసాద్ లు ఎన్నికయ్యారు. సహాయ



కార్యదర్శులు గా కిరణ్, గణేష్ ఉపాధ్యక్షులుగా కార్తిక్, ప్రకాష్‌లు ఎన్నికయ్యారు. **కమిటి సభ్యులుగా:** బి.కృష్ణయ్య,ఎం.డి అహ్మద్ పాషా,బి.సురేష్,జగదీశ్, ఖాసీం, ప్రవీణ్,షబ్బీర్, ఈశ్వర్ నియమించబడ్డారు.

# పోలీస్ స్టేషన్‌లోని సంఘటన దురదృష్టకరం

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, నవంబర్ 28 (జనంసాక్షి):** జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో గురువారం జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువయ్యాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎంఈఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడే మీడియాతో మాట్లాడుతూ గురువారం జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ చూడలేదని, భూత్పూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోలీసులపై దౌర్జన్యం చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఓ యాక్సిడెంట్ కేసు విషయంలో రాజీ కుదిరిచే విషయంలో నాయకులు పోలీసులపై దౌర్జన్యం చేయడం, వారిని నివారించడానికి వెళ్లిన ఎస్సై పై దుర్భాషలాడి దాడికి యత్నించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పోలీసులపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ఘటనపై తాము పోలీసులకు అండగా ఉంటామని, పోలీసులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, పోలీసులు అధికారపక్షం, ప్రతిపక్షం అంటూ తేడా లేకుండా అందరితో చట్టపరంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు ప్రనిల్ చందర్, వీరేష్, మాజీ సర్పంచ్ రేణుక, పిట్టల మురళి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## డాక్టర్ మణికంఠ గౌడ్

**మక్తల్, నవంబర్ 28 (జనంసాక్షి)**

జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దామని మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఉమ్మడి పది జిల్లాల నాయకులతో హైదరాబాద్ లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో జరగబోయే స్థానిక ఎన్నికల కోసం వార్డ్ మెంబెర్ సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ జి హెచ్ ఎం సి ఎన్నికలలో జనసేనపార్టీ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కోరారు. కావున శనివారం హైదరాబాద్ లో జరగబోయే జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మఖ్తల్ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, ఎండీ షోఫీ, రామన్ గౌడ్, గౌడి బాల్ రెడ్డి, శివప్రసాద్, భీంశేన్, భీమేష్, పరుశురాం, ఉమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి కేసులో నలుగురికి పదేళ్ల జైలు శిక్ష..

## రూ. లక్ష చొప్పున జరిమానా..

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 28 (జనం సాక్షి)**

సంగారెడ్డి ఫస్టు క్లాస్ అడిషనల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి జయంతి నలుగురు గంజాయి అక్రమ రవాణ నిందితులకు పదేళ్ల పాటు జ్కెలు శిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారని మెదక్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిషన్ తెలిపారు. 2021 ఫిబ్రవరిలో 102 కేజీల గంజాయిని అక్రమంగా రవాణ చేస్తు ఉండగా జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ నమోదు చేశారు. సంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై హెచ్‌ఏ మోహన్‌కుమార్ రమేష్ రెడ్డి గంజాయిని పట్టు కున్నారు. ఈ కేసును జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై ఎం.టి కుమార్ కేసు నమోదు చేశారని డీసీ తెలిపారు. ఈ కేసులో సంగారెడ్డి జిల్లా కోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తి జయంతి రాథోడ్ మోహన్, రాథోడ్ వెంకట్, కేతావత్ పాండు నాయక్, రాథోడ్ మోతిరాంలకు పది సంవత్సరాల జ్కెలు శిక్షతోపాటు రూ.లక్ష చొప్పున జరిమాన విధించారు. గంజాయి నిందితులకు శిక్షలు పడేవిధంగా చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సిబ్బంది డిప్యూటి కమిషనర్ హరి కిషన్ అభినందించారు.





## పల్లకిసేవలో స్వామివారి ఊరేగింపు

**మల్దకల్ నవంబర్ 28 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం పల్లకి సేవలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను దశమి కట్ట దగ్గరకు ఊరేగించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్యచంద్రారెడ్డి,అర్చకులు మధుసూదనాచార్యులు పాల్గొనగా, ఈ కార్యక్రమంలో అరవింద్ రావు, చంద్రశేఖరరావు,రంగనాథం, అనిల్,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ సప్లై మరో రెండు రోజులు బంద్

## మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి

**సంగారెడ్డి, నవంబర్ 28 (జనం సాక్షి)**

మునిపల్లి, కోహిర్, ఝరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి , కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పటాన్చెరు మండలాల్లో మరో రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదన్నారు. సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎం ఎల్ డి నీటి శుద్ధి కర్మాగారంలో విద్యుత్ బ్రేక్ కారణంగా, మొత్తం పంపు హౌస్ మునిగిపోయిందన్నారు. డెలివరీ సైడ్ పైప్‌లైన్ గాస్కెట్ విఫలమైందని, మరమ్మతు పనులు జరుగుతున్న కారణంగా శనివారం, ఆదివారం నీటి సరఫరా ఆగిపోయిందని, మళ్లీ తిరిగి నీటి సరఫరా సోమవారం ప్రారంభమవుతుందని ఈఈ తెలిపారు.



# పిల్లలను దత్తత ఇచ్చిన తీసుకున్న మూడు సంవత్సరాలు శిక్ష

**మల్దకల్ నవంబర్ 28 (జనంసాక్షి):** జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ,బాలల పరిరక్షణ విభాగంవారి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారంగ్రామ పంచాయతీ సెక్రటరీలకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి,ఆశ కార్యకర్తలకు చట్టబద్ధమైన దత్తత గురించి అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఛైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రవి మాట్లాడుతూ మాతృత్వం ఒక వరం , అందుకు దత్తత మరో మార్గం,పిల్లలను అమ్మడం కొనడం,చట్ట విరుద్ధంగా పెంచుకోవడం నేరమని తెలిపారు. బాలల న్యాయ బాలల రక్షణ సంరక్షణ చట్టం, 2015 ప్రకారంచట్ట విరుద్దంగా పిల్లలను పెంచుకోవడం నేరంచట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చినా తీసుకున్న వారికి 3 సం?ల కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా, ఏ ప్రయోజనం కోసం అయినా ఒక బాలుడు,బాలిక అమ్మటం కానీ కొనటం కాని జరిగితే వారికి ఐదేళ్ళ వరకూ కఠినకారాగార శిక్ష తోపాటు ఒక లక్ష రూ.ల జరిమానా విధించబడును. అంతేకాకుండా వైద్యశాల,నర్సింగ్ హోమ్,ప్రసూతి గృహంలో పనిచేసే సిబ్బంది పై నేరానికి పాల్పడితే వారికి 3 సం?ల వరకు జైలు శిక్ష విధించబడును. ప్రభుత్వమే జిల్లా కలెక్టర్ ద్వారా సులభంగా వేగంగా న్యాయ బద్ధంగా ద్వారా దత్తత ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు దత్తత చాలా సులభం ఆన్లైన్లో ఇంటి వద్దనుండే ఈ క్రింద తెల్పబడినటువంటి పత్రములతో దత్తత కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి,వైద్యాధికారి, స్వరూపరాణి, సిహె చ్ఓ వెంకటస్వామి, దేవన్న,సంధ్యారాణి, నాగేంద్రం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దత్తతకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

## కాలనీలో తాగునీటి కొరత



**గద్వాల టౌన్ నవంబర్ 28 జనంసాక్షి**

జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో గత 5 రోజులుగా కాలనీ ప్రజలకు తాగటానికి మిషన్ భగీరథ త్రాగునీళ్లు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల దగ్గరకు ఎన్నోసార్లు కాలనీ సమస్యలను పరిష్కరించండి అని తెలిపిన ఫలితం మాత్రం శూన్యం.గత 5 రోజులుగా త్రాగటానికి మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదు ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన వారు పట్టించుకోవట్లేదని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు.పట్టణంలో నీటి సమస్య ఏర్పడితే మరుసటి రోజే సమస్యను పరిష్కరించి నీళ్లు వదులుతున్నారు.ఈ కాలనీ పై సంబంధిత అధికారులు ఎందుకంత చిన్నచూపు చూస్తున్నారని మహిళలు అనుకుంటున్నారు.ఎవరు అడిగే నాధుడు లేడు.మా కాలనీలో ఎన్నో సమస్యలు ఉన్నాయని తెలిపిన ప్రయోజనం శూన్యం. కనీసం త్రాగడానికి నీరు అన్నా వదులుతారు అనుకుంటే నీళ్లు కూడా వదలట లేదు. జోగులాంబ గద్వాల జిల్లా లో కలెక్టర్ కార్యాలయం ఉన్న అందులో జిల్లా కలెక్టర్ దృష్టికి ఎన్నోసార్లు త్రాగడానికి నీళ్లు రావట్లేదని మీడియా ద్వారా తీసుకువెళ్లినా మ్మునిసిపల్ సంబంధిత అధికారులపై సిబ్బందిపై చర్య ఎందుకు తీసుకోవట్లేదు అని ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా పైపులు పలిగిపోయినాయి పని నడుస్తూనే ఉన్నది. రేపటి లోగా మీ కాలనీలోకి త్రాగునీరు వస్తాయని కమిషనర్ జానకిరామ్ తెలిపారు.



# సిఎం భద్రతా బందోబస్తు ఏర్పాట్లు.. సమీక్ష

**హుస్నాబాద్ నవంబర్ 28 జనం సాక్షి :** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను సిద్దిపేట జిల్లా కమిషనర్ విజయ్‌కుమార్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట కమిషనరేట్ ప్రాంగణాన్ని సందర్శించి, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాలు, సభా వేదిక, వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం చేసిన ప్రత్యేక ఏర్పాట్లు, వారి రాకపోకలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పూర్తిగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం, పోలీస్ సిబ్బంది, కేడం లింగమూర్తి మరియు బోలిశెట్టి శివయ్య పాల్గొన్నారు.

# ఎలక్షన్ నియమావళిని ఉల్లంఘిస్తే కేసులు నమోదు

**- రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, మధుసూదన్ రెడ్డి**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 28 (జనం సాక్షి)** సంగారెడ్డి రూలర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపిన , ఎలక్షన్ నియమావళి ని ఉల్లంఘన చేసిన కేసులు నమోదు చేస్తామని శుక్రవారం సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ .మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు అయ్యేంతవరకు బెల్టు షాపులు ఎవ్వరు నడపకూడదని ఎవరు నడిపిన తాసిల్దార్ ముందు బైండోవర్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఎన్నికల నియామావళి పాటించాలని 50 వేల రూపాయలకు మించి నగదును తీసుకువెళ్లకూడదని హెచ్చరించారు. ర్యాలీ లకు , ఫంక్షన్స్ లకు పర్మిషన్ తీసుకోవాలి అని అన్నారు

# స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన - యువ నాయకుడు వర్షిత్

**గద్వాల టౌన్ నవంబర్ 28 జనంసాక్షి**
గద్వాల మండలం మేల్లచెరువు గ్రామ పంచాయతీలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన యం.వర్షిత్. ఈ సందర్భంగా వర్షిత్ మాట్లాడుతూ మన గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఆశతో కాకుండా గొప్ప ఆశయం కోసం మీ ముందుకు వచ్చానని గ్రామంలో సమస్యలను తీర్చి నిరంతరం గ్రామం కొరకు శ్రమిస్తానని అన్నారు.మీ అమూల్యమైన ఓటు రేపు నాకు నిర్ణయించే గుర్తుకు ఓటు వేసి నన్ను బలపరచండి అని కోరారు.ఇంకా ఎన్ని రోజులు అగ్రవర్గాల రాజకీయ నాయకుల చేతిలో బానిసలమవుదాం అని మనం ఇప్పటికన్నా మేలుకొని కలిసి కట్టుగా గ్రామ అభివృద్ధిని సాధిద్దాం అని పిలుపునిచ్చారు.గెలిస్తే చరిత్ర ఓడితే గ్రామ అభివృద్ధికి ప్రత్యర్థిగా పోరాడుతానని అన్నారు.



# పోటీచేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి

**నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి**

**వచ్చిన నామినేషన్ను టీ పోల్స్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలి**

**గూగుల్ మీట్లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 28( జనం సాక్షి):**
నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లాల ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో అదనపు కలెక్టర్ నగేష్ ,జెడ్పిసిఓ ఎల్లయ్య ,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లతో కలిసి ఎంపీడీవోలు, ఆర్వోలు ఏఆర్వోలకు తగు సలహాలు సూచనలు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో పోటీచేసే ఆభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలి నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలనీ సూచించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా సర్టిఫికెట్లు సమర్పించకపోతే చెక్ లిస్టులో రాసిచ్చి, నామినేషన్ చివరి రోజు వరకు తప్పనిసరిగా అందివ్వాలన్నారు. ఎన్నికల అధికా రులు వచ్చిన నామినేషన్ను టీ పోల్స్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ఎన్నికల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. రెండవ పేజ్ ఎన్నికల కో సం అధికారుల సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

# చోరీ కేసు నిందితుడి అరెస్టు



**తూప్రాన్ నవంబర్ 28( జనం సాక్షి):**
ఈ నెల 25 వ తేదీన తూప్రాన్ పట్టణంలో ని ఓ ఇంట్లో చోరీ చేసి విలువైన వస్తువులు దొంగలించిన నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. ఆయన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం స్థానిక నర్సాపూర్ రోడ్డు లోని హైవే బ్రిడ్జి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వెళ్తున్న నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీసులు అతన్ని పట్టుకుని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారం, వెండి, నగదు, వాచ్ లు లభించాయి. అనంతరం విచారించగ తూప్రాన్ లో చోరీ చేసినట్లు తెలిపాడు.నిందితుడి గ్రామం నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గా గుర్తించారు. దొంగలించిన సొత్తు ను అమ్మకానికి వెళ్తూ పోలీసులకు చిక్కాడు నిందితుడి నుండి 7 తులాలు



బంగారం, 37 తులాల వెండి, రెండు విలువైన రెండు వాచ్ లు, 20వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# ఇసుక దోపిడి.. అధికారులు జిల్లాలో చోద్యం ?



మంచితనాన్ని, నాయకుల అమాయకత్వాన్ని చట్టంలోని లోసుగులను ఆసరాగా చేసుకుని ఈ ప్రాంతాన్ని ఆర్థిక దోపిడీకి గురి చేస్తామంటే ప్రభుత్వం పాలకులు చూస్తూ ఊరుకోరు పౌర పాటన నో, గ్రహపాటుననో వారు ఆద మరిచితే. మీరు ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు, ఆరోజు నీవు జర్నలిస్టు ముసుగేసుకున్న, ఆరోజు నీవు నాయకుని అనుచరుడైన,ఆరోజు నీవు ఉద్యోగువైన చిరుద్యోగువైన ప్రజలు వెంటపడితే ప్రపంచంలో ఎవరిని వదలలేదు, ప్రజలు వెంట పడితే కుటుంబంలోని తల్లి పిల్ల జల్లా అంతా పారిపోయి ఏ కలుగులో,ఏ తొర్ర బొక్కల్లో దాక్కున్న పట్టుకొచ్చి తర్వాతే పడే శిక్ష ఎంత తీవ్రతంగా ఉంటుందో చరిత్ర చదివితే తెలుస్తుంది.చరిత్ర లో అన్యాయాలు చేస్తే అక్రమాలు చేస్తే శిక్షలు ఏ విధంగా ఉంటాయో పోలీసులు నిత్యం గొంతేత్తుకొని అరుస్తూ ఉంటారు.ఆ మాటలు మీకు వినిపించడం లేదేమో వినిపించిన మమ్మల్ని ఎవరు ఏం చేస్తారేమో అని విర్రవీగుతూ ప్రజల సంపదను కొల్లగొడితే ప్రజా సంపదను కొల్లగొట్టినవాడు ఎవడైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. ప్రజలు వేసే శిక్ష,దండన నీ భావితరాలకు నీ వంశంలో తరతరాలుగా చెప్పుకునేటట్లు ఉంటుంది. అలాంటి శిక్ష.

# సంగారెడ్డిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి

**సంగారెడ్డి చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి, నవంబర్ 28 (జనం సాక్షి)**
సంగారెడ్డి చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేసి,జిల్లా కేంద్ర లో,పట్టణం సంగారెడ్డి టౌన్ లో ప్రమాదాలు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శుక్రవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రతి నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సంగారెడ్డి చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు స్పీడు బ్రేకర్స్, ట్రాఫిక్ సిగ్నల్‌లు, జిబ్రా సింబల్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కేంద్ర పట్టణం సంగారెడ్డి టౌన్‌లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టలో ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రమాదం జరిగిన తరువాత చర్యలు కాదు ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని అన్నారు.

# ప్రజావాణి రద్దు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 28 (జనం సాక్షి)**
గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే



**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి బ్యూరో నవంబర్28 జనంసాక్షి**
తన భార్య సావిత్రిభాయ్ పూలేతో కలిసి బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యాబోధన చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షతను తొలగి ంచి సామాజిక సమానత్వం కోసం ఉద్యమి ంచిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త సంఘ సంస్కర్త పూలే అన్నారు.దళిత వర్గాల అభివృద్ధి,సాధికారత కోసం ముందుకు తీసుకువచ్చి మహిళలకు కూడా విద్య అందించాల్సిన అవసరాన్ని ఉందని తన సతీమణి సావిత్రి భాయ్ తో విద్యాభ్యాసం చేయించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. కార్యక్రమంలో వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్, మధుగౌడ్, యాదగిరి, శరవంద, విభూది నారాయణ, వినోద్ గౌడ్, బొంబాయి మన్నెకొండ, పరుశురాం, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఎస్టి, ఎస్సి, బిసి, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు**



**ఖిల్లా ఘనపురం నవంబర్, 28, (జనం సాక్షి ):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం స్థానిక నాయకులు కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి గోపి మాట్లాడారు. మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, పూలే వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు భూమయ్య శివ శంకర్, తానాజీ, నరేందర్, విజయ కుమార్, ఆగారం లింగం,సింగోటం పాల్గొన్నారు.

**మహాత్మ జ్యోతిబా పూలే సేవలు ఆదర్శం**
**- ముదిరాజ్ మహాసభ తాలూకా అధ్యక్షులు శేఖర్**



**జడ్చర్ల, నవంబర్ 28 (జనంసాక్షి):**
మహాత్మ జ్యోతిబా పూలే సేవలు ఆదర్శమని, ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దామని మన ముదిరాజ్ మహాసభ జడ్చర్ల తాలూకా అధ్యక్షులు గుండె మోని శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మన ముదిరాజ్ మహాసభ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఉన్న జ్యోతిబా పూలే, దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్యాఅభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘస్కర్త అని, ఆయన ఆశయాల సాధనకు ప్రజలందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నరసింహులు, నాయకులు సత్తయ్య, వెంకటేష్, రవి, విజయ్, రాము, వెంకటేష్, రాధాకృష్ణ, శివ, నర్సింలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల నాయకులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, తెలుగు సత్తయ్య, బాగి కృష్ణయ్య, ఫకీర్ జహంగీర్ పాషా, వెంకటేష్ తదితరులు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ అణగారిన ప్రజల జీవితాల్లో చీకట్లు అను తొలగించడానికి అక్షర జ్యోతి వెలిగించి సమ సమాచార నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీకాంత్, నరసింహా రెడ్డి, రామస్వామి, చెన్నయ్య, రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ పట్టణంలో** అంబేద్కర్ చౌరస్తా వద్ద



హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ జ్యోతి బా పూలే అట్టడుగు వర్గాలకు విద్యను అందించడంలో కీలక పాత్ర వహించారని, వితంతువులు, అనాథ పిల్లలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారని, బాలికల కోసం పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతం ఉన్న బీసీ వర్గాలు అన్ని రంగాలలో అన్యాయం ఎదుర్కొంటు న్నాయని, హక్కులు సాధించుకోవాలంటే ఉద్యమ మార్గమే పరిష్కారమని చెప్పారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, సీపీఐ నాయకులు కోహెడ కొమురయ్య, జేఏసీ నాయకులు నాంపల్లి సమ్మయ్య, కోడూరి శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు మైదాంశెట్టి వీరన్న, కోమటి సత్యనారాయణ, వడ్డేపల్లి వెంకటరమణ, బత్తుల రవి, వల్లపు రాజు, గట్టు రాములు, గురాల సంజీవరెడ్డి, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

**పూల విగ్రహానికి పూలమాలలు, ఘన నివాళులు**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 28 (జనం సాక్షి)**
భారతీయ సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా 'బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం' సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం గౌరవాధ్యక్షులు ప్రముఖ కవి రచయిత డప్పోల్ల రమేష్ బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణగారి వేణుగోపాల్ , బిసి సంఘం నాయకులు ప్రభుగౌడ్ పాల్గొన్నారు.



**మహాత్మా జ్యోతిబా పూలే కు ఘన నివాళులు**

**హుస్నాబాద్ నవంబర్ 28 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమం వేసే సంక్షేమ సంఘం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్త్రీలకు విద్య వివిధ కులాలకు చైతన్యం కల్పించడంలో ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్.నాయకులు కొమురయ్య పూజారి రాజు మూలం గురు శ్రీనివాస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 28(జనం సాక్షి)**
సంఘసంస్కర్త కుల అసమానతల సామాజిక ఆర్థిక చైతన్య శీలి జ్యోతిరావు పూలే గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌక్ లో ఆయన విగ్రహం దగ్గర ప్రజా సంఘాలు నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గోపాల్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగన్న,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ పివైఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య పాల్గొన్నారు.

**మహాత్మా జ్యోతిరావు పూలే 135వ ఘనంగా వర్ధంతి**

**కృష్ణ, నవంబర్ 28 (జనం సాక్షి):** మండలం ముడుమాల్ గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందరి ఐక్యమత్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ ఘనంగా వర్ధంతి ఘనంగా ఆ మహనీయునికి నివాళి అర్పించి మౌనం కూడా పాటించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు గ్రామ పెద్దలు చిన్నలు అందరు సహకరించి పాల్గొనటం జరిగింది . జై భీమ్ జై పూలే జోహార్ మహాత్మా జ్యోతిరావు పూలే కు జోహార్ జోహార్, నినాదాలతో ,ముడుమాల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పలికారు.





# వీ-హబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

**- ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థ ప్రత్యక్ష పరిశీలన**

**పటాన్చెరు నవంబర్ 28 (జనం సాక్షి)**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీ-హబ్ ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మనదేశంలో మొట్టమొదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యుబేటర్ అయిన వీ-హబ్ ను పారిశ్రా మిక సందర్శనలో భాగంగా, విద్యార్థులు ప్రత్యక్షం గా పరిశీలించి, పలు విలువైన విషయాలను ఆకలింపు చేసు కున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), మహిళా సాధికారత విభాగం సంయుక్త సహకా రంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థ పకుల క్లబ్ (ఈ-క్లబ్), మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో ఈనెల 24న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. వీ-హబ్ ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను విద్యార్థు లకు ప్రత్యక్షంగా పరిచయం కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. మహిళల నేతృత్వంలోని స్టారప్ట్ లకు మార్గదర్శ కత్వం వహించే, ప్రోత్సహించే, సాధికారత కల్పించే కార్య క్రమాలపై విద్యార్థులు విలువైన సమాచారాన్ని పొందా రు. వ్యవస్థాపక ఆలోచనలు స్కేలబుల్ వ్యాపార వెంచర్ల గా ఎలా అభివృద్ధి చెందుతాయో వారు తెలుసుకున్నారు. అక్కడి వారితో నిర్వహించిన ముఖాముఖిలో, పరిశీలన, ఊహ, సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఎలా ఉద్భవిస్తాయో గీతం విద్యార్థులు పరిశీలించారు. వీ-హబ్ లోని కార్యకలాపాలు వేగవంతమైన ఆలోచన, సమస్య గుర్తింపు, వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారా ల సృష్టిని ప్రోత్సహించాయి. సహకార బృందాలలో పనిచేస్తూ, విద్యార్థులు త్వరిత నమూనాలను అభివృద్ధి చేయడమే గాక, వాస్తవ-ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనా త్మకత ఎలా వృద్ధి చెందుతుందో స్వయంగా పరిశీలిం చారు. ఈ పిచింగ్ సెషన్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడా నికి, వారి భావ ప్రకటనా నైపుణ్యాలకు పదును పెట్టడానికి మరింత సహాయ పడింది. వృత్తిప రమైన వాతావరణంలో వ్యవస్థాపకులు ఆలోచనలను ఎలా ప్రభావితం చేస్తారో ఆచరణాత్మకంగా గ్రహించారు. ఈ విద్యార్థి ప్రతినిధి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్ లు పార్థసారథి, వినీత్ కుమార్ నాయ కత్వం వహించారు. వీ-హబ్ యొక్క ఇంక్యుబేషన్ ప్రక్రియలు, స్టార్టప్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యార్థులకు వారు మార్గనిర్దేశం చేశారు. ఇంక్యుబేషన్, మెంటర్ షిప్, నైపుణ్యాభివృద్ధి, మహిళా వ్యవస్థాపకు లకు నిధుల లభ్యతలో వీ-హబ్ చూపెడుతున్న చొరవల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. మహిళా సాధికారత సెల్ ప్రతినిధులు డాక్టర్ ఎ.ఫణి శీతల్, డాక్టర్ దుర్గేష్ నందిని ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. మొత్తంమీద, పారిశ్రా మిక సందర్శన సుసంపన్నమైన, స్ఫూర్తిదా యకమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఆవిష్కర ణ, జట్టుకృషి, నాయకత్వం, సృజనాత్మకతల సమస్య పరిష్కారాన్ని పెంపొందించింది.



## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ఖరారు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 28 :** చేర్యాల మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను పార్టీ గ్రామ,మండల కమిటీల సమక్షంలో శుక్రవారం ఖరారు చేశారు. తాడూరు నర్ర ఉపేందర్ రెడ్డి, చిట్యాల వంకాయల రమణ, దానంపల్లి రాచకొండ కనకయ్య, కమలాయపల్లి ఓరుగంటి పద్మ లను అభ్యర్థులుగా ఎంపిక చేశారు. మండల కమిటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, జిల్లా రైతు సమన్వయ కమిటీ మెంబర్ అంకుగారి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉల్లం పల్లి కరుణాకర్, మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, నాయకులు రామగల్ల బాబు, ఎర్రోళ్ల రామచంద్రం, యాట యాదగిరి, చేర్యాల టౌన్ మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- అక్రమంగా బెల్ట్ షాపులు నడిపితే కేసులు నమోదు
- సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి



**సంగారెడ్డి నవంబర్ 28 (జనం సాక్షి)**

పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రూరల్ పోలీస్‌స్టేషన్ లో ఎస్సై మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపిన వారిపై కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు అయ్యేంతవరకు బెల్టు షాపులు ఎవ్వరు నడపకూడదని ఎవరు నడిపిన తాహసిల్దార్ ముందు బైండోవర్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియామావళి పాటించాలని రూ.50 వేలు మించి నగదును తీసుకువెళ్లకూడదని హెచ్చరించారు. ర్యాలీ లకు ఫంక్షన్స్ లకు పర్మిషన్ తీసుకోవాలి అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

**మెదక్, నవంబర్ 28 (జనం సాక్షి):**

మండలంలోని పైతర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవింద్ రెడ్డి గారి చంద్రశేఖర్ రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎర్ర మల్లేశం బట్టుపవన్, కుమ్మరి రామచందర్ , బోయిని నర్సింలు, నాగరాజు, మరిల్లి కుమార్, కొడపాక బిక్షపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, బిఆర్ఎస్ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఎల్లేశం, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ తిమ్మప్ప స్వామి సేవలో పీఠాధిపతులు

**కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**







**మల్దకల్ నవంబర్ 28 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వివిధ మఠాల పీఠాధిపతులు హాజరై శ్రీ తిమ్మప్ప స్వామి సేవలో తన్మయులవుతూ భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్నారు. ఈనెల 25 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శుభూదేంద్ర తీర్థులు పాల్గొని బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.రెండవ రోజు విద్యాసింధు మాధవ తీర్థులు, హరిద్వార్ శ్రీ భైరవి అమ్మవారు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.మూడవరోజు సోదివాది రాజమఠం పీఠాధిపతులు శ్రీ విశ్వ వల్లభ తీర్థులు దేవాలయానికి వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి మల్దకల్ క్షేత్ర మహిమ గురించి వివరించారు.

**దేవాలయానికి రానున్న ఉడిపి పలిమార్ మఠాధిపతులు**

మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి నాలుగవ శుక్రవారం సాయంత్రం శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి,విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు విచ్చేయనున్నారు.శనివారం విద్యా మాన్య విద్యా వేద పాఠశాలను కావేరీ భాయ్ సేతురామారావు స్మారకార్థం వారి కుమారుడు పట్వారి ప్రహ్లాద రావు పద్మావతి సొంత పట్టా స్థలంలో భవనం నిర్మించి రామ లక్ష్మణ సీత ఆంజనేయ స్వామి సమేతంగా,కృష్ణా రుక్మిణి పద్మావతి విగ్రహ దాతలచే సేకరించి స్వామీజీకి భవనం పూర్తిగా స్వాధీనపరచడం జరుగుతుంది.విగ్రహ దాతలు మల్దకల్ పట్వారి అరవిందరావు విజయమ్మ,గద్వాల గోవిందరావు సావిత్ర భాయ్ దంపతులు ఇవ్వడం జరిగింది. రమేష్ ఆచారి ఆధ్వర్యంలో దాతలచే సేకరించిన శిలా ప్రహరీ నిర్మాణానికి పశ్చిమ శిలా ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభిస్తారు.వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు స్వగృహంలో శ్రీ మూలరాముల పూజలు జరిపి తీర్థం ప్రసాదాలు భక్తులకు అందజేస్తారనివారు తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి



- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్

**మెదక్, నవంబర్ 28 (జనం సాక్షి):**

ప్రతి గ్రామ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో షేక్ శాహబుద్దీన్ దర్గా ఆవరణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఈ విషయం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు క డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, అలాగే బి ఆర్ ఎస్ నాయకులే ప్రభుత్వ పథకాలను పంచుకున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి విజయ దుందుభి మోగించాలని అన్నారు. కార్యకర్తలు చాయ్ నీళ్లు తాగైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల నాయకులు గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అప్పాజీ పల్లి గ్రామం నుంచి గజిని వెంకట్ గౌడ్, కొంగోడు గ్రామం నుంచి బందెల సామెల్, తుక్కాపూర్ గ్రామం నుంచి శివప్ప గారి శ్రీశైలం, పైతర గ్రామం నుంచి ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గా ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి అల్లు మల్లారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏళ్లగారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బండి రమేష్, విజయ్ గౌడ్, బందెల సామెల్, బండి మల్లేష్, మన్నె కిష్టయ్య, జనార్దన్ రెడ్డి, అది నాగేశ్వర్ రావు, జోగిపేట విట్టల్, నర్సింలు, గౌండ కృష్ణ, శ్రీశైలం, మన్నె శ్రీనివాస్, భూమయ్య, రమేష్, నాయిని లక్ష్మయ్య, చిన్న రాయన్న, ఏసురాజ్, అశోక్, లంబాడి పాండు, సుధాకర్, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, కంచర్ల నాగరాజ్, తుడుం రామకృష్ణ, సిద్దప్ప,, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచు కు 14 వార్డుమెంబర్‌కు 11 నామినేషన్లు

**అల్లాదుర్గం నవంబర్ 28 (జనంసాక్షి)**

అల్లాదుర్గం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు శుక్రవారం రెండవ రోజు 25 నామినేషన్లు దాఖలయినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు.

సర్పంచ్ కు అల్లాదుర్గం1, నడిమి తండా 2 ,రెడ్డి పల్లి 2 ,చేవెళ్ల 1, మాందాపూర్ పూర్ 2,కాయిదం పల్లి1, గడి పెద్దపూర్ 1,అప్పాజీ పల్లి 2,రాంపూర్2.

వార్డు మెంబర్ కు ముప్పారం1,మాందాపూర్ 1, రెడ్డి పల్లి 5, నడిమి తండా 4, నామినేషన్లు వేసినట్లు ఆయన తెలిపారు.



## జర్నలిస్టుల ధర్నాను విజయవంతం చేయాలి

**జోగిపేట నవంబర్ 28 (జనం సాక్షి)**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్లో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యు జే )ఆందోల్ తాలూకా కోశాధికారి గొర్ల కాడి కుమార్, ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని హెల్త్ కార్డులను మర్చిపోయిం దని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మన యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎన్నో సార్లు కలిసి చర్చించడంతో పాటు వినతి పత్రాలను అందించినప్పటికి గత 20 నెలలుగా అక్రెడిటేషన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారణి విమర్శించారు.ఇప్పటికి పాత అక్రెడిటేషన్ కార్డులను పలు దఫాలుగా రెన్యూవల్ చేస్తున్నా రే తప్ప కొత్త కార్డులు ఇవ్వడం లేదు. ఇదేమని అడిగితే, ఇదిగో ,అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న, ఉదయం 10 గంటలకు మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్ణయించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా తెలియపరిచారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెస్ బోర్డులు

**- జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి మణిపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో..**
**- పంపిణీ చేసిన పాలమూరు ఎన్నారై ఫోరం**



**చారకొండ,నవంబర్28 (జనంసాక్షి)**
విద్యార్థుల మనసు ప్రశాంతత ఏకాగ్రత కొరకు ఆట ఎంతో ప్రయోజనం ఉందని ఎంఈఓ ఝాన్సీ రాణి, జిహెచ్ఎం భగవాన్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం చారకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్నారై ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చారకొండ విద్యార్థులతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ ఝాన్సీ రాణి,జిహెచ్ఎం భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నారై పురం నాగర్ కర్నూల్ కార్యదర్శి రమేష్ రెడ్డి,కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి సమక్షంలో చెస్ బోర్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎంఈఓ జిహెచ్ఎం మాట్లా డుతూ విద్యార్థులకు మనసు ఏకగ్రత ప్రశాంతత కొరకు చెస్ ఆట ఎంతో ప్రయోజనం ఉంటుందని వారు తెలిపారు.అదేవిధంగా ఎన్నారై ఫోరం వక్తలు చెస్ ఆట వల్ల ప్రయోజనాలు, జీవితంలో మెలకువలను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చారకొండ కార్యదర్శి నాయిని పరంజ్యోతి, పాఠశాలకు ఉపాధ్యాయులు పిడి డాక్య నాయక్,వరలక్ష్మి,ప్రాథమిక పాఠశాల తురకలపల్లి ప్రధానోపాధ్యాయులు మైపాల్ నాయక్,స్థానిక ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ పరిధిలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**రేగోడ్, నవంబర్28 (జనంసాక్షి):**
రేగోడ్ మండల పరిధిలోని కొత్వాల్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలకు నచ్చక కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని రమేష్, రాజు యాదవ్ తెలిపారు.పార్టీలో చేరిన వారు సుధాకర్, సురేందర్,సతీష్, అరుణ్, సావిత్రి, రమేష్,దశరథ్ నాయక్ చేరారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (జనం సాక్షి):**
నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు రెండో రోజు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు అధికంగా ఉంచాలని, నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిపిస్తే రూ. పది లక్షల కేంద్ర నిధులు : బిజెపి నేతలు





**హుస్నాబాద్ నవంబర్ 28 జనం సాక్షి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన బిజెపి ఎన్నికల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామగోపాల్ రెడ్డి, తిరుమల లక్కీరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు చేయకపోవడంతో అభివృద్ధి కుంటుబడిందని బిజెపి నేతలు విమర్శించారు. హుస్నాబాద్ ప్రాంతంలో హైవే, గ్రామీణ రహదారులు, వైకుంఠధామాల నిర్మాణం వంటి పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. గ్రామాల్లో బిజెపి సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ప్రతి గ్రామానికి పది లక్షల కేంద్ర నిధులు మంజూరు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని నేతలు వెల్లడించారు. సమావేశంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల బహిష్కరణ





**- ఎర్రవల్లి భూ నిర్వాసితుల కమిటీ**

**చారకొండ, నవంబర్ 28(జనంసాక్షి)**
మండలంలోని ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా గ్రామల ప్రజలు భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రవల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకొని సర్పంచ్ ఎన్నికలు బహిష్కరించాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రపల్లి భూ నిర్వాసితుల కమిటీ నాయకులు మాట్లాడుతూ ఎత్తిపోతల(డిఎల్ఐ-82)పథకంలో భాగంగా నిర్మించ తలపెట్టిన ఎర్రవల్లి-గోకారం రిజర్వాయర్ లో ఎర్రవల్లి ఎర్రవల్లి తండా గ్రామాలు ముంపుకు మినహాయింపు ఇవ్వాలని ఎంత వేడుకున్నా భూ నిర్వాసితులకు ప్రజా ప్రతినిధులు,అధికారులు న్యాయంచేయకపోగా, ప్రభుత్వం పునరావాస,పునర్నిర్మాణం ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి నిరసిస్తూ ఎర్రవల్లి గ్రామపంచాయితీ లో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు బహిష్కరించాలని ఎర్రవల్లి,ఎర్రవల్లి తాండా గ్రామాల ప్రజలు ఎన్నికలను బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎర్రవల్లి ఎర్రవల్లి తండాలు ముంపుకు గురికాకుండా రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి న్యాయం చేయాలని తాసిల్దార్ నుండి కలెక్టర్ వరకు అదేవిధంగా ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించడం జరిగింది.కానీ వినతి పత్రం అందించిన సమయంలో రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి న్యాయం చేస్తానని చెప్పి మాటల వరకే పరిమితమయ్యారని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ నిర్వాసితుల కమిటీ చేస్తున్న భూ పోరాటాన్ని న్యాయం చేస్తారని,ఎర్రవల్లి ఎర్రవల్లి తండా గ్రామాల ప్రజలు రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించకపోతే గ్రామాలు ముంపుకి గురికావడంతో పాటు వ్యవసాయ భూములు కోల్పోతామని,ముంపుకు గురి అవుతున్న ప్రజలకు పునరావాసం పరిష్కరించకపోతే సర్పంచ్ ఎన్నికల తో పాటు ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రెండు రోజులలో 38 నామినేషన్లు

**పాపన్నపేట, నవంబర్ 28 (జనంసాక్షి) :**
మెతుకు సీమాలో అతి పెద్ద మండల మైన పాపన్నపేట మండలంలో 40 గ్రామ పంచాయతీలకు మొదటి విడత సర్పంచ్ స్థానాల ఎన్నికలకు గురువారం అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు గురువారం 13, రెండవ రోజు శుక్రవారం 25 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రెండు రోజులలో 38 నామినేషన్లు వచ్చాయి. పాపన్నపేట సర్పంచ్ స్థానానికి పావని నరేందర్ గౌడ్ నామినేషన్ వేశారు. శనివారం చివరి రోజు ఆయా గ్రామాల నుండి అధికంగా నామినేషన్లు రానున్నాయి.





## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మక్తల్, నవంబర్ 28 (జనంసాక్షి)**

అనారోగ్య కారణాల వల్ల ఈమధ్యనే మృతి చెందిన తమ బాల్య మిత్రుడు బండారి కురుమూర్తి కుటుంబానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవతరగతి 2008 మిత్రబృందం సభ్యులు అండగా నిలిచారు. స్నేహబంధాన్ని చాటుతూ మృతుడి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మిత్రులంతా కలిసి రూ. 33వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కురుమూర్తి మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి కొంతవరకు భరోసా కల్పించేందుకు మిత్రులు ఈ మంచి పనికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులోనూ తమవంతు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు. వీరు చేసిన సహాయం పట్ల మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసిన వారిలో మిత్రబృందం సభ్యులు వాకిటి రాజు, కె. నేతాజీ రెడ్డి, బండారి ఆనంద్, టప్ప శేఖర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొని మహిళ మృతి

**సంగారెడ్డి, నవంబర్ 28 (జనం సాక్షి)**



కారు ఢీ కొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం సంగారెడ్డిలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ రాము నాయుడు కథనం ప్రకారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోతి రెడ్డి పల్లిలోని స్టార్ హాస్పిటల్ దగ్గర శ్రీకృష్ణ టెంపుల్ కమాన్ సమీపంలో పటాన్చెరు మండలం భానుర్ గ్రామానికి చెందిన మొగిలిగారి ద్వారకేశ్వరి (52) నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న సమయంలో అదే సమయంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి కొత్త బస్టాండ్ వైపు వస్తున్న హుండాయ్ కార్ నంబర్ ఏపీ-39 క్యూడబ్ల్యూ-2929 గల కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా మహిళను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిందని సీఐ తెలిపారు. మృతురాలి కొడుకు హరిచరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రతి గ్రామంలో ఎన్నికల్లో పోటీ చేయాలి : సిపిఐ

**అమరచింత జనం సాక్షి నవంబర్ 28**

మండల కేంద్రంలోని శుక్రవారం సిపిఐ పార్టీ కమిటీ సమావేశంలో ప్రతి గ్రామంలో సర్పంచులు వార్డ్ మెంబర్లుగా ఎన్నికల్లో పోటీ చేయాలని. సి.పి.ఐ.జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అవకాశం ఉన్నచోట కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీ చేయవచ్చని సి.పి.ఐ. రాష్ట్ర పార్టీతీర్మానించిందన్నారు. పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ వార్డులన్నింటికీ పోటీ చేయాలని ఆయన తెలిపారు. ఎక్కడైతే పార్టీ బలహీనంగా ఉన్నచోట కనీసం వార్డులకైనా పోటీ చేయాలన్నారు. ఎన్నికలు గ్రామాలలో పార్టీ సమావేశాలు పెట్టుకొని పోటీకి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



**నాగర్ కర్నూల్, నవంబర్ 28(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండలం చర్ల ఇటిక్యాల మాజీ సర్పంచ్ శ్రీదేవి బాలరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో వేలాదికోట్లతో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను నాయకులను గెలిపించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం పాఠశాలల నిర్మాణాలు రహదారుల ఏర్పాటు లాంటి పథకాలను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదం నరేందర్ తోపాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య శిక్షణా తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలన బృందం



**నాగర్ కర్నూల్ నవంబర్ 28(జనంసాక్షి):**

రాష్ట్ర పరిశీలన బృందం పర్యవేక్షణలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో తిమ్మాజీపేట మండలం చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ బోధనా తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలను సందర్శించి, లిప్ కార్యక్రమం పై పదవ తరగతి విద్యార్థుల తరగతులపై రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్ పర్యవేక్షణ చేసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా బిజినాపల్లిలో సంత బజార్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నటువంటి మిడ్లైన్ పరీక్షను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికలకు రెండో రోజు వంద నామినేషన్లు

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 28(జనం సాక్షి)**

గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ రెండో రోజు శుక్రవారం వందమంది సర్పంచి అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల, ధరూరు,గట్టు,కేటీ దొడ్డి మండలాల్లో మొత్తం 106 గ్రామపంచాయతీలకు గాను రెండు రోజులకు కలిపి మొత్తం 168 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు వచ్చాయన్నారు. అలాగే నాలుగు మండలాల పరిధిలో 974 వార్డు స్థానాలు ఉండగా రెండో రోజు 84 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా రెండు రోజులకు కలిపి మొత్తం 97 నామినేషన్లు వచ్చాయని చెప్పారు.

శుక్రవారం గద్వాల మండలానికి సంబంధించి 28 గ్రామ పంచాయతీలలో 36 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు.

ధరూర్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు గాను 15 మంది అభ్యర్థులు, గట్టు మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 36 మంది అభ్యర్థులు,కేటీ దొడ్డి మండలంలో 23 గ్రామపంచాయతీలకు గాను 13 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసారన్నారు.వార్డు స్థానాలకు సంబంధించి గద్వాల మండలంలో 248 స్థానాలకు 48 మంది, గట్టు మండలంలో 262 స్థానాలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారన్నారు. ధరూర్ మండలంలో 254 వార్డు స్థానాలకు గాను 20 మంది అభ్యర్థులు, కేటీ దొడ్డి మండలంలో 210 వార్డు స్థానాలు ఉండగా ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారని కలెక్టర్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు,సర్పంచ్,వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-ఏ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171-బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171-సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171-ఇ , 171-ఎఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా,డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు.



రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.